క్లుప్తంగా

అయోధ్య అక్షతల పంపిణీ



అక్షతలను పంపిణీ చేస్తున్న చక్కా సుబ్బరాయుడు

చీమకుర్తి: అయోధ్య రామమందిరం నుంచి విశ్వహిందూపరిషత్ వారు పంపించిన అక్షతలను సంతనూతలపాడు మండల విశ్వహిందూపరిషత్ ప్రతినిధి చక్కా సుబ్బరాయుడు గురువారం మండలంలోని ఇంటింటికి తిరిగి పంపిణీ చేశారు. 5 కేజీలు పంపించగా వాటికి 75 కేజీలు బియ్యం, ఆవునెయ్యి కలిపి ప్రతి ఊరులోని స్థానిక ఆలయాల్లో ఆయా గ్రామాలకు చెందిన భక్తులకు అందిస్తున్నట్లు సుబ్బరాయుడు తెలిపారు.

ఇంటి నిర్మాణాలు త్వరగా పూర్తి చేయండి



ఇంటి నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న దుంపా చెంచిరెడ్డి

చీమకుర్తి: జగనన్న కాలనీల్లో నూతనంగా ఇళ్ళను ప్రారంభించిన వారు త్వరితగతిన పూర్తి చేయాలని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ దుంపా చెంచిరెడ్డి విజ్ఞప్తి చేశారు. గురువారం సంతనూతలపాడులోని జగనన్న కాలనీలో స్థానిక లబ్ధిదారుని ఇంటికి దుంపా చెంచిరెడ్డి శంకుస్థాపన చేశారు. ఆయన మాట్లాడుతూ ఇటీవల జగనన్న కాలనీలో దాదాపు 100 ఇళ్ళకు పైగా నిర్మాణాలు ప్రారంభమయ్యాయని గుర్తు చేశారు. స్థానిక సర్పంచ్ దర్శి నాగమణి, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

నేడు మాలకొండ హుండీ లెక్కింపు

వలేటివారిపాలెం: మండలంలోని మాలకొండలో వెలసి ఉన్న శ్రీ మాల్యాద్రి లక్ష్మీనరసింహ స్వామి వారి దేవస్థానం 13 వారాల హుండీ లెక్కింపు శుక్రవారం జరగనున్నట్లు ఆలయ ఈఓ కేబీ శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం ఉదయం 8 గంటల నుంచి కొండపై ఉన్న కల్యాణ మండపంలో 32 హుండీలు నిండి నందున ప్రత్యేక అధికారి పర్యవేక్షణలో లెక్కిస్తామని తెలిపారు.

సీఎం రిలీఫ్ ఫండ్ అందజేత

దొనకొండ: మండలంలోని పెదన్నపాలెం పంచాయతీ సర్పంచ్ మిండాల మంగమ్మ భర్త నాగయ్య అనారోగ్యంతో కొన్ని రోజుల క్రితం మృతి చెందారు. దర్శి ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్ చొరవతో సీఎం రిలీఫ్ ఫండ్ రూ.5 లక్షలు మంజూరైంది. ఈ సందర్భంగా గురువారం మండల కన్వీనర్ కందుల నారపురెడ్డి.. నాగయ్య కుటుంబానికి రూ.5 లక్షల చెక్కు అందజేశారు. ఎంపీటీసీ ఆది సుబ్బారావు, ఎమ్మెల్యే సహాయకుడు భాస్కరరెడ్డి పాల్గొన్నారు.

పొదిలి ఉపాధ్యాయునికి డాక్టరేట్



అనిల్‌కుమార్‌ను సన్మానిస్తున్న ఎంఈఓలు, ఉపాధ్యాయులు

పొదిలి రూరల్: పొదిలి మండలంలోని ఈగలపాడు ప్రాథమికోన్నత పాఠశాలలో జీవశాస్త్రం ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న మోక్షగుండం అనిల్‌కుమార్‌కు ఆంధ్ర విశ్వ విద్యాలయం పీహెచ్‌డీ ప్రదానం చేసింది. రసాయన శాస్త్ర విభాగంలో 'గ్రీన్ హైడ్రో థర్మల్ సింథసిస్ స్ట్రక్చరల్ క్యారెక్టరైజేషన్ ఆఫ్ మెటల్ ఆక్సైడ్ నానో పార్టికల్స్ అండ్ దెయిర్ బయోలాజికల్ అప్లికేషన్ అండ్ ఫొటో కాటలైటిక్ ఆక్టివిటీస్' అనే అంశంపై 2022లో చేసిన పరిశోధనకుగాను డాక్టరేట్ పట్టా ప్రకటించారు. ఈ సందర్భంగా అనిల్‌కుమార్‌ను గురువారం పాఠశాలలో ఎంఈఓలు ఎం.శ్రీనివాసులు, పి.నాగలక్ష్మి, హెచ్‌ఎం నరసారెడ్డి, రామాంజనేయులు, బీవీ రెడ్డి ఘనంగా సన్మానించి అభినందించారు.

18 మద్యం బాటిళ్లు స్వాధీనం

మార్కాపురం: నివాస ప్రాంతాల్లో అక్రమంగా మద్యం అమ్ముతున్న వ్యక్తిని గురువారం అరెస్టు చేసినట్లు పట్టణ ఎస్సై కోటేశ్వరరావు తెలిపారు. పూలసుబ్బయ్య కాలనీలోని ఆర్చి వద్ద ఉన్న ఒక ఇంటిలో ఉప్పుతుల పాండు మద్యం అమ్ముతున్నాడన్న సమాచారం రావడంతో తనిఖీ చేసి 18 బాటిళ్లను స్వాధీనం చేసుకుని అరెస్టు చేసినట్లు తెలిపారు.

గిద్దలూరు రూరల్: మండలంలోని ఉయ్యాలవాడలో మద్యం బాటిళ్లను అక్రమంగా నిల్వ ఉంచి విక్రయిస్తున్న వ్యక్తిని పోలీసులు గురువారం అరెస్టు చేశారు. ఎస్‌ఐ మహేష్ కథనం ప్రకారం.. గ్రామంలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్నారని సమాచారం అందడంతో పోలీసులు సోదాలు చేశారు. ఆ వ్యక్తి వద్ద మద్యం బాటిళ్లను గుర్తించి అతడిని అరెస్టు చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

ఆడుదాం ఆంధ్రలో 63 క్రీడలు

- 36 వార్డు సచివాలయాల్లో నిర్వహణ
- మూడు పాఠశాలల్లో ప్రారంభించిన కమిషనర్ వెంకటేశ్వరరావు



మద్దిపాడు కడియాల యానాదయ్య ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కబడ్డీ ఆడుతున్న యువకులు

ఒంగోలు సబర్బన్: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఆడుదాం ఆంధ్ర క్రీడా కార్యక్రమంలో మొత్తం 63 క్రీడలు నిర్వహిస్తున్నామని ఒంగోలు నగర కమిషనర్ ఎం.వెంకటేశ్వరరావు చెప్పారు. నగరంలోని మూడు పాఠశాలల్లో నిర్వహిస్తున్న క్రీడలను శుక్రవారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ శుక్రవారం నగరంలోని 36 వార్డు సచివాలయాల పరిధిలో క్రీడలు నిర్వహిస్తున్నామన్నారు. మొత్తం 63 రకాల క్రీడలను ప్రవేశపెట్టినట్లు పేర్కొన్నారు. పీవీఆర్ గ్రౌండ్స్‌లో క్రికెట్ పోటీలను ప్రారంభించిన ఆయన తొలుత క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. అదేవిధంగా సెయింట్ జేవియర్స్, డాన్ బాస్కో స్కూళ్ళలో క్రీడలను కూడా ప్రారంభించామన్నారు.

మద్దిపాడు: మండలంలోని అన్ని సచివాలయాల్లో యువకులు కబడ్డీ ఆటను ఉత్సాహంగా ఆడారు. షెడ్యూల్ ప్రకారం గురువారం కబడ్డీ గేమ్‌ను నిర్వహించారు. అన్ని సచివాలయాల్లో యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. శుక్రవారం ఖోఖో పోటీలు నిర్వహించనున్నటు అధికారులు తెలిపారు. సచివాలయ స్థాయి పోటీల్లో గెలుపొందిన వారు మండల స్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. కబడ్డీ క్రీడ జరుగుతున్న క్రమంలో పలువురు విద్యార్థులు గ్రామస్తులు క్రీడలు వీక్షించడానికి తరలివచ్చారు.

నాగులుప్పలపాడు: క్రీడలు శారీరక వ్యాయమంతో పాటు మానసికోల్లాసానికి దోహదపడతాయని ఎంపీపీ అంజమ్మ కృష్ణారెడ్డి అన్నారు. ఆడుదాం ఆంధ్రా క్రీడలు మూడో రోజు క్రీడలను నిడమానూరు గ్రామంలో కొత్తకోట గ్రామ సచివాలయం పరిధిలోని తక్కెళ్ళపాడు, కొత్తకోట గ్రామాల మధ్య పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులను పరిచయం చేసకున్న అనంతరం కొద్దిసేపు క్రికెట్ అడారు. కొత్తకోట జట్టు తక్కెళ్ళపాడు జట్టుపై విజయం సాధించినట్లు తెలిపారు. కంచర్ల సుధాకర్, పరంధామిరెడ్డి, బోడపాటి హరిబాబు, ఎంఈవోలు రవి, రమణయ్య, పీడీ వెంకట్రావు పాల్గొన్నారు.

హోరాహోరీగా క్రీడా పోటీలు

మోటుమాల (కొత్తపట్నం): గ్రామీణ ప్రాంతంలో క్రీడాకారులు తమలోని ప్రతిభను చాటుకొని ఉన్నతంగా రాణించాలనే ఉద్దేశంతో ఆడుదాం ఆంధ్ర ఆటల పోటీలు నిర్వహిస్తున్నట్లు మండల విస్తరణాధికారి ఏ.బాలచెన్నయ్య అన్నారు. ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా మూడో రోజు పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో గురువారం మోటుమాల గ్రౌండ్‌లో వాలీబాల్ ఆటను బాలచెన్నయ్య రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. మోటుమాల, గుండమాల సచివాలయం పరిధిలో వాలీబాల్ 3, బ్యాట్‌మెంటన్ 3, కబడ్డీ 4, ఖోఖో 4 టీంలు వచ్చాయన్నారు. రెండు సచివాలయాల్లో 8 టీంలు విజేతలుగా ప్రకటించారు. కార్యదర్శి వెంకటేశ్వరరెడ్డి, లావణ్య, పురిణి శ్రీనివాసరెడ్డి, సచివాలయం కన్వీనర్ కోడూరి వెంకటరెడ్డి, మాజీ సర్పంచ్ పురిణి బ్రహ్మారెడ్డి, పురిణి శివకృష్ణ, హరినారాయణ, సీహెచ్ బ్రహ్మయ్య, వలంటీర్ సిద్దయ్య, కోడూరి పాలచంద్ర, తిరుపతిరెడ్డి, కోడూరి అయ్యన్న, ప్రభుత్వ పాఠశాల పీడీలు షేక్ ఫైయాజ్, డీ.సాయి కిషోర్, భానుప్రతాప్, యశోద, కిరన్, శ్రీను, జ్యోతి, సీహెచ్ వెంకటేశ్వర్లు, శృజన పాల్గొన్నారు.

ఒంగోలు రూరల్: గ్రామ స్థాయిలో క్రీడా వజ్రాలను వెలికితీసి వారిని సాన పెట్టటం ద్వారా మంచి క్రీడాకారులుగా తయారవుతారని ఒంగోలు ఎంపీపీ మలిఖార్జునరెడ్డి అన్నారు. గురువారం పలు క్రీడలను ప్రారంభించారు. ఒంగోలు తహసీల్దార్ పసుపులేటి మురళి పరిశీలించారు. అంబటిరాయడు, సాత్విక్, కోనేరు హంపి తదితర క్రీడాకారుల ప్రతిభాపాఠవాలను తెలియజేశారు. ఈవోఆర్‌డీ మారెడ్డి రమణమ్మ, విలేజ్ స్పెషల్ ఆఫీసర్ డా.భూపాల్‌రెడ్డి, కార్యదర్శి భాగ్యలక్ష్మి, యర్రజర్ల సర్పంచ్ రాములమ్మ శ్రీనివాసు, కార్యదర్శి రామకృష్ణ, కరవది సర్పంచ్ కోటేశ్వరరావు, కార్యదర్శులు నాగేంద్ర కుమార్, హేమా శ్రీలక్ష్మీ, ఉలిచి సర్పంచ్ మురళి, కార్యదర్శి సురేష్‌కుమార్, దేవరంపాడు సర్పంచ్ మహాలక్ష్మి, కార్యదర్శులు సుజాత, స్వాతి, గుండాయిపాలెం సర్పంచ్ సాజన్య రామకృష్ణ, కార్యదర్శి ఆశీర్వాదం, పాతపాడు కార్యదర్శి బేబీ, చింతాయిగారిపాలెంలో కార్యదర్శి స్వప్న, సర్పంచ్ కోదండరామిరెడ్డి, దశరాజుపల్లెలో సర్పంచ్ శ్రీలక్ష్మీ చంద్రశేఖర్‌రెడ్డి, కార్యదర్శి రేవతి తదితరులు పర్యవేక్షించారు.



ఒంగోలు రూరల్: సర్వేరెడ్డిపాలెంలో షటిల్ ఆడుతున్న క్రీడాకారులు



పీవీఆర్ గ్రౌండ్స్‌లో క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న కమిషనర్ వెంకటేశ్వరరావు



నాగులుప్పలపాడు: బౌలింగ్ చేస్తున్న ఎంపీపీ అంజమ్మ



ఒంగోలు రూరల్: మాట్లాడుతున్న ఎంపీపీ మలిఖార్జునరెడ్డి



మోటుమాల గ్రౌండ్‌లో వాలీబాల్ ప్రారంభిస్తున్న ఈవోఆర్డీ బాలచెన్నయ్య

ఘనంగా రమణ మహర్షి జయంతి



పొన్నూరు శ్రీనివాసులని సన్మానిస్తున్న మహిళా భక్త బృందం

ఒంగోలు మెట్రో: స్థానిక కోర్టు సెంటర్లోని ఎస్వీఎస్ కళ్యాణ మండపంలో గురువారం నిర్వహించిన భగవాన్ శ్రీ రమణ మహర్షి జయంతి వేడుకల్లో ప్రకాశం జిల్లా రచయితల అధ్యక్షుడు, ప్రముఖ ఆధ్యాత్మిక ఉపన్యాసాలు పొన్నూరు శ్రీనివాసులు ప్రసంగించారు. నేను అంటే శరీరమా లేక ఆత్మా అనే ఆధ్యాత్మిక అన్వేషణ అవసరమని, నేను అన్న అహంకారం తొలగిపోయినప్పుడే భగవత్ దర్శనం కలుగుతుందని రమణ మహర్షి చెప్పారన్నారు. అరుణాచలంలో ఆయన ప్రారంభించిన గిరి ప్రదక్షిణలో ప్రతి నెలా పౌర్ణమి రోజు లక్షలాదిమంది పాల్గొంటున్నారన్నారు. భగవాన్ రమణ ఆధ్యాత్మిక కేంద్రం నిర్వాహకులు పాల్గొన్నారు.

మూలకణ దానంపై అవగాహన



అవగాహన సదస్సు నిర్వహిస్తున్న క్విస్ రాజ్‌కిరణ్

ఒంగోలు: మూల కణ దానంపై క్విస్ విద్యార్థులకు గురువారం ధాత్రి స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి వెల్లంకి రాజ్‌కిరణ్ అవగాహన కల్పించారు. క్యాన్సర్ వ్యాధితో బాధపడేవారికి వారి మూల కణాలు మ్యాచ్ అయిన వారి నుంచి మూల కణాలు సేకరించి వ్యాధిని నివారించే ఉద్దేశంతో ఈ సంస్థ స్థాపించామన్నారు. క్విస్ విద్యాసంస్థల నుంచి విద్యార్థుల మూలకణాలు ఎక్కువ మ్యాచ్ అయినట్లు తెలిపారు. విద్యార్థుల లాలాజలం నుంచి మూలకణాలు సేకరించి వారి పేర్లను నమోదు చేసుకున్నారు. క్విస్ విద్యా సంస్థల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ నిడమానూరి సూర్య కళ్యాణ్ చక్రవర్తి, వైస్ చైర్మన్ డాక్టర్ ఎన్.గాయత్రి అభినందించారు. క్విస్ సెట్ ప్రిన్సిపాల్ డాక్టర్ వైవీ హనుమంతరావు, ఎన్ఎస్ఎస్ డైరెక్టర్ డాక్టర్ నవనీత్ కృష్ణ, ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త పార్థశర్మ పర్యవేక్షించారు.

వడ్డీ లేకుండా పన్ను బకాయిలు చెల్లించాలి



ట్రంకు రోడ్డులో సిబ్బందికి సూచనలు చేస్తున్న నగర కమిషనర్ వెంకటేశ్వరరావు

ఒంగోలు సబర్బన్: ఆస్తి పన్ను వడ్డీ లేకుండా చెల్లించేందుకు మూడు రోజులు మాత్రమే గడువు ఉందని ఒంగోలు నగర కమిషనర్ ఎం.వెంకటేశ్వరరావు గురువారం విడుదల చేసిన ప్రకటనలో వెల్లడించారు. డిసెంబర్ 31వ తేదీ లోపు అయితే వడ్డీ లేకుండా కట్టించుకుంటారని వివరించారు. అలాగే ఖాళీ స్థలం పన్ను, మంచినీటి కుళాయి పన్నులను వెంటనే చెల్లించాలని పేర్కొన్నారు. ఉదయం 8 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు కౌంటర్లు పని చేస్తాయన్నారు. డిసెంబర్ 31వ తేదీ తరువాత ఆస్తి పన్ను బకాయిదారుల నీటి కుళాయిలు, అత్యవసర సేవలు నిలుపుదల కోసం నోటీసులు జారీ చేస్తామని చెప్పారు.

నేడు కౌన్సిల్ అత్యవసర సమావేశం

ఒంగోలు నగర పాలక సంస్థ కౌన్సిల్ అత్యవసర సమావేశం శుక్రవారం నిర్వహిస్తున్నట్లు నగర మేయర్ గంగాడ సుజాత తెలిపారు. సభ్యులు తప్పకుండా హాజరు కావాలన్నారు.

పారిశుద్ధ్య పనులు ఆగకూడదు

ఒంగోలు సబర్బన్: నగరంలో పారిశుద్ధ్య పనులు ఆగకూడదని అధికారులను కమిషనర్ ఎం.వెంకటేశ్వరరావు ఆదేశించారు. గురువారం పనులను పరిశీలించారు. సిబ్బంది గత కొన్ని రోజులుగా సమ్మెలో ఉన్నారన్నారు. అందుకే రెగ్యులర్ కార్మికులతో నిర్వహించాలన్నారు.

యాజమాన్య పద్ధతులు పాటించండి



అవగాహన కల్పిస్తున్న వేలం నిర్వాహణాధికారి

ఒంగోలు సెంట్రల్: పొగాకు సాగులో ఉత్తమ యాజమాన్య పద్ధతులు పాటిస్తే మంచి నాణ్యత వస్తుందని బోర్డు ఒంగోలు-2 వేలం నిర్వాహణాధికారి కోవి రామక్రిష్ణ తెలిపారు. ఎన్‌జీ పాడు మండలం మాచవరంలో పొగాకు రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పురుగు మందు అవశేషాలు, అన్యపదార్థాలు వలన కలిగే ప్రతి కూల పరిస్థితులపై అవగాహన కల్పించారు. తలలు తుంచుట, పిలకల నివారించుట వలన కలిగే ఉపయోగాలను, నీటి తడుల యాజమాన్యపై పంట నియంత్రణపై పాటించాల్సిన పద్ధతులను వివరించారు. ఐటీసీ మెనేజర్ యశ్వంత్ కుమార్, ఎఫ్ఓ రామాంజనేయులు, బోర్డు సిబ్బంది, రైతు సంఘ నాయకులు పాల్గొన్నారు.

దేవస్థానానికి శంకుస్థాపన నేడు

కందుకూరు రూరల్: మండలంలోని మాచవరం గ్రామం ఐయ్యలరెడ్డి దేవస్థానం శంకుస్థాపన మహోత్సవం శుక్రవారం ఉదయం 8.37 గంటలకు నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డి హాజరవుతారని భక్తులు పాల్గొనాలని కోరారు.

పార్కు అభివృద్ధి పనులకు రూ.20 లక్షలు

ఒంగోలు సబర్బన్: నగరంలోని నాటు బాబూరావు పార్కు అభివృద్ధి పనులకు రూ.20 లక్షలు కేటాయించినట్లు ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత చెప్పారు. గురువారం 14వ డివిజన్‌లోని నాటు బాబూరావు పార్కు అభివృద్ధి పనులను టెంకాయ కొట్టి ప్రారంభించారు. పనులు త్వరగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. కార్పొరేటర్ షేక్ ఇమ్రాన్ ఖాన్, కాంట్రాక్టర్ అడపాల రాము పాల్గొన్నారు.



శంకుస్థాపన చేస్తున్న మేయర్ గంగాడ సుజాత

విద్యారంగానికి ప్రభుత్వ ప్రోత్సాహం



నిడమానూరులో ట్యాబ్‌లు అందజేస్తున్న ఎంపీపీ దంపతులు, నాయకులు



ట్యాబ్‌లు అందజేస్తున్న ఎంపీటీసీ, సర్పంచ్

ఒంగోలు రూరల్: విద్యా రంగానికి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం విశేష కృషి చేస్తోందని కరవది-1 ఎంపీటీసీ మన్నే శ్రీనివాసరావు అన్నారు. రూరల్‌లోని కరవది జెడ్పీ హైస్కూల్‌లో ట్యాబ్‌లు పంపిణీ హెచ్‌ఎం రవికుమార్ అధ్యక్షతన జరిగింది. మండలంలో జూనియర్ కళాశాల ఏర్పాటు చేసిన ఘనత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. సర్పంచ్ డి.కోటేశ్వరరావు మాట్లాడుతూ విద్యారంగంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకువచ్చింది వైఎస్‌జగన్ మోహన్‌రెడ్డి అన్నారు. గతంలో బ్లాక్ బోర్డుపై చాక్‌పీస్‌ల కోసం ఇబ్బంది పడిన రోజులు తనకు బాగా గుర్తు ఉన్నాయని నేడు అదే హైస్కూల్‌లో డిజిటల్ రూమ్‌లు , కంప్యూటర్ రూమ్స్, వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. హెచ్‌ఎం రవికుమార్ నేతృత్వంలో ఎంపీటీసీ మన్నే శ్రీనివాసరావు , సర్పంచ్ కోటేశ్వరరావు అందజేశారు. జూనియర్ కళాశాల లెక్చరర్లకు ఎంపీటీసీని కలిసి తమకు ల్యాబ్ సౌకర్యాలు లేదని తెలియజేశారు.

నాగులుప్పలపాడు: ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడం తో పాటు అక్కడ చదివే విద్యార్థుల్లో నైపుణ్యం అభివృద్ధి చేసి వారి జీవితాలను ఉన్నత స్థానానికి తీసుకెళ్ళడానికి ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారని ఎంపీపీ నలమలపు అంజమ్మ కృష్ణారెడ్డి అన్నారు. గురువారం నిడమానూరు గ్రామంలోని కూనం రామిరెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతన్న విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ కార్యక్రమంలో మాట్లాడారు. విద్యార్థుల్లో నైపుణ్యాభివృద్ధి దిశగా అడుగులు వేయడానికి బైజూస్ సంస్థతో ఒప్పందం కుదరుర్చుకొని వారికి అవసరమైన కంటెంట్ ద్వారా సిలబస్ అందించడం చాలా గొప్ప విషయమన్నారు. ఎంఈవోలు రవి, ఈవీ రమణయ్య, ప్రధానోపాధ్యాయుడు అబ్దుల్ కరీం సాహెబ్, లిడ్ క్యాప్ స్టేట్ డైరెక్టర్ కంచర్ల సుధాకర్, నాయకులు పులిచర్ల పరంధామిరెడ్డి, మారెడ్డి వీరారెడ్డి, గంగ్ర రమణా రెడ్డి, ఘట్టమనేని అశోక్, కాట్రగడ్డ శ్రీనివాసరావు, బోడపాటి హరిబాబు, శివ, ప్రతాప్ రెడ్డి, విజయభాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినులకు అభినందనలు



విద్యార్థినులను అభినందిస్తున్న ఎంఈఓలు ఇతర ఉపాధ్యాయులు

మద్దిపాడు: మండల కేంద్రం మద్దిపాడు కడియాల యానాదయ్య ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మండల స్థాయిలో ఉన్నత పాఠశాలల విద్యార్థినులకు వ్యాసరచన వక్తృత్వం, చిత్రలేఖనంలో విద్యార్థినులకు పోటీలు నిర్వహించారు. జనవరి 24న జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా మండల స్థాయి నియోజక వర్గ స్థాయి, జిల్లా స్థాయిలో పోటీల నిర్వహిస్తున్నారు. మండలంలో నిర్వహించిన వక్తృత్వ పోటీల్లో మద్దిపాడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న జి. స్నేహలత మొదటి స్థానం సాధించగా, జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల బసవన్నపాలెంకు చెందిన ఆర్. నదియా రెండో స్థానంలో నిలిచారు. మూడో స్థానంలో పెదకొత్తపల్లి జిల్లా పరిషత్ పాఠశాలకు చెందిన సీహెచ్ మమత నిలిచారు. వ్యాసరచన, చిత్రలేఖనం పోటీల్లో గెలుపొందిన వారిని శుక్రవారం ప్రకటించనున్నట్లు పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు పెద్దిరెడ్డి కోటిరెడ్డి తెలిపారు.

వాటర్ కూలర్ బహూకరణ



కూలర్ బహూకరిస్తున్న ఇన్నర్ వీల్ క్లబ్ సభ్యులు

ఒంగోలు మెట్రో: ఇన్నర్ వీల్ క్లబ్ ఆఫ్ ఒంగోలు సెంట్రల్ కమిటీ ఆధ్వర్యంలో ఒంగోలు సంతపేటలోని శివం నిత్య అన్నదాన క్షేత్రానికి గురువారం స్టీల్ వాటర్ కూలర్ (ఫ్రిజ్) బహూకరించారు. ఈ సందర్భంగా సంస్థ జిల్లా చైర్‌పర్సన్ కోలా విజయలక్ష్మి మాట్లాడుతూ మా కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ స్కూల్లోని బాలికలకు ఆరోగ్య సహకారం దివ్యాంగులకు వృద్ధులకు, అనాథలకు గత ఐదు సంవత్సరాలు పైగా పలు సేవా కార్యక్రమాలు చేస్తున్నామని తెలిపారు. శివం ఫౌండేషన్ ప్రతిరోజూ పేదలకు అనాథలకు అన్నదానం చేసి మానవత్వం చూపిస్తున్నారని చెప్పారు. వారికి తమ కమిటీ తరపున ఈరోజు వాటర్ కూలర్ అందజేస్తున్నామని తెలిపారు. భవిష్యత్తులో తమ సహకారం ఉంటుందని తెలిపారు. ఇన్నర్ వీల్ క్లబ్ ఆఫ్ ఒంగోలు సెంట్రల్ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు సీత ఓరుగంటి, బి. అనూష, ఎడిటర్ మాలతి. కోశాధికారి ఎ. హైమవతి. ఐ. ఎస్ఓ సునీత, ఒంగోలు నగర అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మారెళ్ళ సుబ్బారావు, గొల్లపూడి శ్రీహరి, కొసూరి శ్రీదేవి నాగాంజనేయులు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు

- ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్



సంక్షేమ పథకాల బుక్‌లెట్‌ను అందజేస్తున్న ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్

సీఎస్‌పురం(పామూరు): అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అందుతున్నాయని ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్‌యాదవ్ అన్నారు. మండలంలోని ఉప్పలపాడు సచివాలయ పరిధిలోని కొండబోయినపల్లి, కొండ్రాజుపల్లి, రంగనాయునిపల్లి గ్రామాల్లో గురువారం రాత్రి గడప గడపకు మన ప్రభుత్వం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుర్రా జెడ్పీటీసీ, వైస్ ఎంపీపీతో కలిసి ఇంటింటికీ వెళ్లి వైఎస్సార్ సీపీ హయాంలో ప్రభుత్వ లబ్ధి వివరాలను వివరించారు. స్థానికులు పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికితేగా వెంటనే సచివాలయ సిబ్బంది, వలంటీర్లను పిలిపించి సమస్యలను త్వరితగతిన పరిష్కంచాలని ఆదేశించారు. మీ ప్రాంతంలో ఇంకా ఏవైనా సమస్యలు ఉన్నాయా అని, కాలనీలు మంజూరయ్యాయా, కట్టుకుంటున్నారా, బిల్లులు వచ్చాయా అని వివరాలు అడుగుతూ గడప గడపలో ప్రజలతో మమేకమయ్యారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది, వలంటీర్లు అంకితభావంతో పనిచేసి సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి, ప్రభుత్వానికి పేరు ప్రతిష్టలు తేవడంతో పాటు అధికారులు కూడా ప్రజా మన్ననలు పొందాలని సూచించారు. కార్యక్రమంలో కొండబోయినపల్లి, కొండ్రాజుపల్లి, రంగనాయునిపల్లి గ్రామాల్లో పండుగలా సాగింది. జెడ్పీటీసీ మేకల శ్రీనివాసులుయాదవ్, వైస్ ఎంపీపీ దుగ్గిరెడ్డి ప్రతాప్‌రెడ్డి, ఎంపీడీఓ సీహెచ్.రామచంద్రరావు, పార్టీ మండల అధ్యక్షుడు భువనగిరి వెంకటయ్య, జేసీఎస్ మండల కన్వీనర్ బైరెడ్డి తిరుపతిరెడ్డి, ముడుమాల నారాయణరెడ్డి, బైరవకోన ఆలయ చైర్మన్ సిద్దు రమణారెడ్డి, నారాయణ స్వామి ఆలయ మాజీ చైర్మన్ దుగ్గిరెడ్డి జయరెడ్డి, సంయుక్త కార్యదర్శి పాలకొల్లు వెంకటేశ్వరరెడ్డి, యూత్ మండల అధ్యక్షుడు బొర్రాజు రమణయ్య, ఉప్పలపాడు సర్పంచ్ యంబడి ప్రవీణ్‌కుమార్, పుల్లగూరపల్లి సర్పంచ్ యం.భానుతేజ, ఏయంసీ డైరెక్టర్ కే.రమణారెడ్డి, ఎస్.సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.